

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 03 | సంచిక : 136 | ఎడిటర్ : జి.రాజేష్ | మంగళవారం 11 ఆగష్టు 2026 | పేజీలు : 6 | వెల రూ. 4.00


## కేర్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలపై గళమెత్తిన రైతులు,కార్మికులు..



- క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్స్ అంటూ ఏలూరులో జైల్ భరో
- మండుటెండలో ఫైర్ స్టేషన్ సెంటర్ లో రాస్తారోకో
- అరెస్టులు చేసిన పోలీసులు.. కార్పొరేట్ కంపెనీల లూటీ
- ఆపకపోతే ప్రజా ప్రతిఘటన తప్పదు.
- రైతు,కార్మిక, రైతు-కూలీ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు హెచ్చరిక

ఏలూరు ఐఎన్‌బిటైమ్స్ : కేంద్ర మోడీ ప్రఊభుత్వం అనుసరిస్తున్న రైతాంగ,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై రైతులు,కార్మికులు గళమెత్తారు. సంయుక్త కిసాన్ మోర్చా- కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ నినాదంతో ఏలూరులో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. మండుటెండలో ఫైర్ స్టేషన్ లో రాస్తారోకో చేపట్టారు. 151 ప్రకారం అరెస్టులు చేసి టూ కార్మిక, రైతు,

మిగతా 2లో



## ఎఫ్‌సీవీ పొగాకు రైతుకు నష్టం రానివ్వం

- నిర్ణయించిన ధరలకే కొనుగోళ్లు జరగాలి
- నిబంధనలు పాటించని కంపెనీలపై కఠిన చర్యలు
- ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల వడ్డీలేని రుణం
- ఆఫ్‌స్టైల్, లో గ్రేడ్ పొగాకు కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సాయం
- వచ్చే సీజన్‌లో 80 మిలియన్ కేజీల సాగుకే అనుమతి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

# తెలంగాణ కోసమే బతికిన పెద్ది

- ప్రజల అభిమానం చూరగొన్న నేత
- నర్సంపేట కాలేజీఇకి పెద్ది పేరు పెడతాం
- సంతాపసభలో కేటిఆర్ వెల్లడి



నర్సంపేట,ఐఎన్‌బిటైమ్స్

ఎంతకాలం బతికినం అనేది కాదు.. ఎట్లా బతికినం అనేది ముఖ్యం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవితమే అందుకు ఉదాహరణ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభకు హరీశ్ రావుతో కలిసి హాజరయ్యారు. పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రకు వేలాది మంది తరలివచ్చారు.లక్షకు పైగా మంది 12 గంటల పాటు వర్షం పడుతున్నా ఎక్కడికి వెళ్లకుండా అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన ఎలాంటి వ్యక్తే

మిగతా 2లో



## మజ్లిస్‌కు కొమ్ముకాస్తున్న రంగనాథ్

- నాదర్‌గుల్ ఆక్రమణలపై చర్యలు తీసుకుని హైడ్రా
- అక్కడ ఎన్నో ఎకరాల భూమిలో అక్రమ కట్టడాలు
- మీడియాతో చిట్‌చాట్‌లో రాంచంద్రరావు

2లో

# భూ రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ సంస్కరణలు





-వచ్చే 7 నెలల్లో 68.64 లక్షల పాస్ పుస్తకాల జారీ
-ఈ నెల వరకూ 32.22 లక్షల పుస్తకాలు రైతులకు అప్పగింత
-పట్టాదారు పాస్ పుస్తకాలకు టెక్నాలజీ రక్షణ కవచం
-పాత రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ
-డీఎస్సీపై టీచర్లు తిరగబడినా గొడ్డలి పార్టీకి బుద్ధిరాలేదు
-రాష్ట్రంలో ప్రతీ ప్రాజెక్టు తామే కట్టానని కలలు కంటున్నారు
-కలిదిండిలో మీ భూమి- మీ హక్కు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- మీ భూమి- మీ హక్కు పట్టా దారు పాస్ పుస్తకాల పంపిణీ
- కేవైసీ అనంతరం మహిళా రైతుకు రాజ ముద్రతో పట్టా దారు పాస్ పుస్తకాన్ని అందించిన సీఎం
- కలిదిండి గ్రామ సభకు హాజరైనట్టు గా రిజిస్టర్‌లో సంతకం

కైకలూరు,ఐఎన్‌బిటైమ్స్

గత పాలనలో అస్తవ్యస్తంగా మారిన భూమి రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ రికార్డుల సంస్కరణలు 2026 తీసుకొచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే అజెండాగా కూటమి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. 2027 నాటికి రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి రైతులు, భూ యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తామని తెలిపారు. కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో మీ భూమి- మీ హక్కు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఇ-కేవైసీ పూర్తి చేసిన అనంతరం నల్లజర్ల దుర్గా భవానీ అనే మహిళా రైతుకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాన్ని సీఎం జారీ చేశారు. రీసర్వే ప్రక్రియకు సంబంధించి

మిగతా 2లో




# గ్లోబల్ పర్యాటక పటంలో ఆంధ్రప్రదేశ్

- ఏపీ పర్యాటక రంగ అభివృద్ధికి గ్లోబల్ టూర్ ఆపరేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి దుర్గేష్ పిలుపు
- గోదావరి పుష్కరాలు-2027 కు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం
- ఏపీలో పర్యాటక అవకాశాలపై ఐఏటీఓ సమావేశంలో ప్రత్యేక చర్చ
- పుష్కరాల నాటికి ఆధ్యాత్మిక సర్క్యూట్లు, పంచారామ క్షేత్రాల దర్శనం,
- సెప్టెంబరు 10 నుండి 13 వరకు విశాఖపట్నంలో ఐఏటీఓ వార్షిక సదస్సు

న్యూఢిల్లీ, ఐఎన్‌బిటైమ్స్

దేశంలోనే అత్యంత వైవిధ్యమైన పర్యాటక ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు, రాష్ట్రాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్(ఐఏటీవో), ట్రావెల్ ట్రేడ్ భాగస్వాములు, హోటల్ రంగానికి చెందిన ప్రముఖులతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సోమవారం న్యూఢిల్లీలోని తాజ్ అంబాసిడర్ హోటల్ లో ఒక ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా

మిగతా 2లో




## ఫార్చ్యూన్ ఇండియాలో లోకేశ్‌పై కథనం

కోటి కర్చు చేశారన్న ప్రచారం ఖండించిన ప్రభుత్వం

2లో

## భూ సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం!

- కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- 22-ఏ నుంచి మాజీ సైనికుల భూముల తొలగింపు
- లబ్ధిదారులకు 1-బి ప్రతులు అందజేసిన ముఖ్యమంత్రి



## డీఎస్సీ అక్రమాలను నిలదీస్తూ వైఎస్సార్‌సీపీ నిరసన

- పలు చోట్ల లాఠీఛార్జీలు చేయడంపై ఆందోళన
-ఎక్కడికక్కడే నేతలను అడ్డుకున్న పోలీసులు



INB TIMES
తెలుగు దినపత్రిక
Telugu Daily News Paper
మంగళవారం 11-8-2026

## డీఎస్సీ అక్రమాలను నిలదీస్తూ వైఎస్సార్‌సీపీ నిరసన



అమరావతి,ఆగస్ట్10
డీఎస్సీ అక్రమాలను నిలదీస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన నిరసన కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడిని పెంచాయి. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ర్యాలీలను అడ్డుకోవడం, నేతలను అదుపులోకి తీసుకోవడం.. పలు చోట్ల లాఠీఛార్జీలు చేయడంపై వైఎస్సార్‌సీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. నిరసనలను అడ్డుకోవడం చంద్రబాబు ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడుతున్నారు. డీఎస్సీ నియమకాల్లో జరిగిన అవినీతికి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయడం, ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ అభ్యర్థులు, డీఎస్సీ సంఘాలతో వైఎస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పలుచోట్ల పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ర్యాలీలు, నిరసనలకు అనుమతి లేదంటూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. పులివెందులలో పోలీసులు దౌర్జన్యకాండకు పాల్పడ్డారు. పులివెందులలో ఆర్డీవోకు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులపై లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో పలువురికి గాయాలు కాగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు వినిపించాయి.

## భూ సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం!

కైకలూరు, ప్రజల భూ, రెవెన్యూ సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపుతున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మొదట స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ 22ఏ బాధితులతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ భూ, రెవెన్యూ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.
మాజీ సైనికులకు ఊరట:
మాజీ సైనికులతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. ఉద్యోగ విరమణ అనంతరం తమకు ప్రభుత్వం అందించిన భూములు 22-ఏ జాబితాలో చేర్చడంతో ఎదురవుతున్న ఇబ్బందులను వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను సావధానంగా విన్న సీఎం చంద్రబాబు సంబంధిత భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అదే విధంగా డీ నోటిఫికేషన్ ప్రక్రియను సులభతరం చేసేలా ఆర్డీఓకు అధికారాలను కల్పించాలని సూచించారు. అలాగే అసైన్డ్ భూములను పట్టా భూములుగా వర్గీకరించే ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో తమ భూ సమస్యలకు పరిష్కారం లభించడంతో మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫార్చ్యూన్ ఇండియాలో లోకేశ్‌పై కథనం




అమరావతి,ఆగస్ట్10 ఫార్చ్యూన్ ఇండియా పత్రికలో మంత్రి నారా లోకేశ్‌పై వ్యాసం కోసం కోటి రూపాయలకుపైగా ప్రభుత్వ ధనం ఖర్చు చేశారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ప్రభుత్వం స్పష్టం చేసింది. లోకేశ్‌పై తప్పుడు ప్రచారాన్ని ఖండించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న జీవోకు, ఫార్చ్యూన్ ఇండియా కథనానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. 18-1-2025న జారీ చేసిన జీవో.. ప్రపంచ ఆర్థిక సదస్సులో ఏపీ పెట్టుబడి అవకాశాల ప్రచారం కోసం ఇచ్చిందని.. ఓ ఆంగ్ల ఛానల్‌కు చెల్లింపులు చేయాలని ఇచ్చిన ప్రభుత్వ ఆదేశాలే ఆ జీఓలో ఉన్నాయని ఏపీ సర్కార్ వెల్లడించింది.ఫార్చ్యూన్ ఇండియా, సిఎన్‌బిసి టివి రెండు వేర్వేరు సంస్థలని.. రెండింటికీ ఎలాంటి సంబంధం లేదని సర్కార్ వివరణ ఇచ్చింది. జీవోను వక్రీకరించి మంత్రి నారా లోకేశ్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. ప్రజలకు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం అందించడం నేరమని హెచ్చరించింది. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేసింది. తప్పుడు పోస్టులను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తప్పవని ఏపీ ప్రభుత్వం స్పష్టీకరించింది.

## తెలంగాణ కోసమే బతికిన పెద్ది

తెలుపడానికి ఇదే నిదర్శమన్నారు. పెద్ది కోరుకున్నట్లు వచ్చే రెండేండ్లలో అధికారంలోకి వస్తామన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సంపేటలోని మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతామన్నారు. భవిష్యత్ తరాలు గుర్తు చేసుకునే విధంగా ఘన నివాళులు అర్పిద్దామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ఒంటిచేత్తో నడిపిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అని బీఆర్ఎస్ కేటీఆర్ అన్నారు. ప్రజల్లో సుదర్శన్‌రెడ్డి పట్ల ఉన్న గౌరవం.. ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నవారి సంఖ్యను చూస్తే తెలుస్తోందని చెప్పారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో నిర్వహించిన పెద్ది సుదర్శన్ సంస్మరణ సభలో కేటీఆర్ మాట్లాడారు.
తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా పెద్ది సుదర్శన్‌రెడ్డి భారీ ఎత్తున నిర్వహించేవారు. ఆయన్ను బతికించుకునేందుకు ఎంత ప్రయత్నం చేయాలో అంతా చేశాం. ఎవరైనా ఎంతకాలం బతికామన్నది ముఖ్యం కాదు.. ఎలా బతికామన్నదే ముఖ్యం. ఎమ్మెల్యేగా ఒక్కసారి గెలిచినా.. జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఆయన పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా సాగిన పోరాటం, తెలంగాణ అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే గా పెద్ది చేసిన శాశ్వత పనులపై చేసిన డాక్యుమెంట్ ప్రదర్శన పలువురిని కంటతడి పెట్టించింది. డాక్యుమెంటరీ చూసి పెద్ది భార్య స్వప్న కన్నీరుమున్నీరైంది.

## భూ రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ సంస్కరణలు



కలిదిండిలో నిర్వహించిన గ్రామసభకు హాజరైనట్టుగా సీఎం రిజిస్టర్‌లో సంతకం చేశారు. అనంతరం ప్రజలు, రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కారు బుల్లెట్ వేగంతో అభివృద్ధి చేస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు ఇచ్చిన భూమిని 22ఏ లో పెడితే దానిని పరిష్కరించి వారికి పట్టాలు ఇచ్చాం. మీ భూమి మీ హక్కు దానిపై ఇతరులు పెత్తనం చేయడానికి వీల్లేదు. పాస్ పుస్తకాలపై గత పాలకులు ఫోటోలు ఎలా వేసుకుంటారు. 2019-24 మధ్య గత పాలకులు చేసిన విధ్వంసం కారణంగా రెవెన్యూ రికార్డులు ధ్వంసం అయ్యాయి. వారికి ఇష్టం లేని వ్యక్తుల భూముల్ని, ఆస్తుల్ని డిజిటల్ గా 22ఏ లో పెట్టేసి వివాదాస్పదం చేశారు. 2024లో అధికారంలోకి రాగానే ఎక్కడికి వెళ్లినా భారీ ఎత్తున భూ ఫిర్యాదులు అందాయి. అప్పుడే వీటన్నిటినీ పరిష్కరించాలని నిశ్చయించుకున్నాం. ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరిస్తున్నాం. సమస్యలు పట్టించుకోని వారికి ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. గత పాలకులు బటన్ నొక్కటం, పరదాల చాటున రావటం, సభలు పెట్టి చెట్లు నరికేశారు. ప్రజల సమస్యలు తెలుసుకోవాలనే ప్రతీ నెలా సమావేశాల ద్వారా వారిని కలుస్తున్నాం. కరెన్సీకి ఉండే పటిష్టమైన భద్రతా ఫీచర్లను పట్టా దారు పాస్ పుస్తకాలకు కూడా అమలు చేస్తున్నాం. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ఆస్తుల వివరాలను ట్యాంపర్ చేయకుండా భద్రత కల్పించాం. క్యూఆర్ కోడ్ సహా ఇతర సాంకేతిక పరమైన భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేశాం. 32.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను ఇప్పటి వరకూ రైతులకు, భూ యజమానులకు అందించాం. వచ్చే ఏడు నెలల్లో 9365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేస్తాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

రెవెన్యూ సంస్కరణలతో రైతులకు ప్రయోజనాలు:
ఇప్పటి వరకూ 41 వేల ఎకరాల మేర భూ సమస్యలు క్లియర్ చేశాం. దీని ద్వారా 1.27 లక్షల మందికి పైగా రైతులు, పరిశ్రమలు, ప్రజలకు ప్రయోజన కలిగింది. 1.36 లక్షల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశాం. ప్రతీ రైతుకు, భూ యజమానికి రాజ ముద్రతో కూడిన పట్టా దారు పాస్ పుస్తకాలు జారీ చేసే వరకూ విశ్రమించం. భూమి తమదైనా వేర్వేరు ఇబ్బందులతో రైతులు, భూ యజమానులు ఇప్పటి వరకూ సమస్యలు ఎదుర్కొన్నారు. 1బీ, అడంగల్, డీకేటీ, ఏఆర్సీ, ఇనామ్, సీలింగ్ లాంటి పాత భూమి రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టాం. లింక్ డాక్యుమెంట్లన్నీ ఆన్ లైన్ ద్వారా అందిస్తాం. భూ రికార్డులను చట్టబద్ధంగా నవీకరించి ధృవీకరించే ప్రక్రియను పకడ్బందీగా చేస్తున్నాం. 9 లక్షల మందికి ఇప్పటి వరకూ ఆటో మ్యూటేషన్ సౌకర్యం కల్పించాం. రీసర్వే ప్రక్రియను రైతుల సమక్షంలోనే చేసి ఈకేవైసీ తీసుకున్న తర్వాతే రాజముద్రతో కూడిన పట్టా దారు పాస్ పుస్తకాలను ముద్రించి పంపిణీ చేస్తున్నాం. రూ.1.50 కు యూనిట్ చొప్పున రాయితీ విద్యుత్ ను జోన్ తో నిమిత్తం లేకుండా ఇస్తున్నాం. ప్రభుత్వానికి రూ.1150 కోట్ల అదనపు భారం పడినా దేశానికి ఆదాయం వచ్చేలా చేస్తున్న రైతుల కోసం దీనిని భరిస్తున్నాం. నాన్ ఆక్వా జోన్ పరిధిలోని 12,500 మంది రైతులకు కూడా కొత్తగా ఈ రాయితీ విద్యుత్ అమలు అవుతుంది." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## ఎఫ్‌సీవీ పొగాకు రైతుకు నష్టం రానివ్వం

గుంటూరు, ఎఫ్‌సీవీ పొగాకు రైతులను ప్రస్తుత సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గుంటూరులోని పొగాకు బోర్డు కార్యాలయంలో ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లు, ధరలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, పొగాకు పండించే ప్రాంతాల శాసనసభ్యులు, పొగాకు బోర్డు చైర్మన్, ఈడీ, కొనుగోలు సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రాంతాల రైతులతో సుమారు రెండు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. రైతుల సమస్యలు, కంపెనీల కొనుగోలు తీరు, ధరల అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. పొగాకు బోర్డు 140 మిలియన్ కేజీల ఉత్పత్తికి అనుమతి ఇవ్వగా, గత సీజన్ చివరిలో మంచి ధరలు రావడంతో రైతులు ఆశతో సాగును పెంచారని, ఫలితంగా సుమారు 240 మిలియన్ కేజీల వరకు పొగాకు ఉత్పత్తి జరిగిందన్నారు. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, సిగరెట్లకు సంబంధించిన పరిణామాలు తదితర కారణాలతో ధరలు తగ్గాయని పేర్కొన్నారు.

## కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలపై గళమెత్తిన రైతులు,కార్మికులు..

(మొదటి పేజి (తరువాయి)

వ్యవసాయ కార్మిక, రైతు -కూలీ సంఘాల నాయకులను,కార్యకర్తలను టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి పోరండ్ల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస డాంగే, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు, ఐ ఎఫ్ టి యు నగర కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్, రైతు-కూలీ సంఘం (ఆం.ప్ర) జిల్లా కార్యదర్శి ఎస్.కె.భాషా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడారు. కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలు అనుసరిస్తోందని, కార్మిక, రైతాంగ హక్కులను హరించి వేస్తోందని తీవ్రంగా విమర్శించారు. నాడు బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని, నేడు దేశాన్ని లూటీ చేస్తున్న క్విట్ కార్పొరేట్స్ ఉద్యమం జరుగుతున్నదని చెప్పారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు, అమెరికా సామ్రాజ్యవాదులకు లొంగిపోయిందని, అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య




ఒప్పందం చేసుకుంటున్నదని అన్నారు. మన వ్యవసాయాన్ని సర్వనాశనం చేసే ఈ ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించేలా మద్దతు ధర గ్యారంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతుల రుణాలు మాఫీ చేయాలని కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనాన్ని పెంచాలన్నారు. సార్వత్రిక సామాజిక భద్రత పింఛను నెలకు రూ.10 వేలు ఇవ్వాలన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు-2025, విత్తన బిల్లు-2025, ఎన్.ఎఫ్.ఎస్.ఏ సవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం అందజేయాలన్నారు. బలవంతపు భూసేకరణ ఆపాలని కోరారు. పెంచిన ఎరువులు, పెట్రోల్, డీజిల్,గ్యాస్,ఇతర సరుకులు ధరలు తగ్గించాలని, సబ్సిడీలను పునరుద్ధరణ చేయాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రాస్తారోకో చేస్తున్న సమయంలో టూ టౌన్ సి.ఐ అశోక్ కుమార్ నేతృత్వంలో అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ తరలించి అనంతరం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్ట భాస్కరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు,సిరిబత్తుల సీతారామయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కట్టా నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు నారపల్లి రమణారావు,కె. శ్రీనివాసరావు, పంపన రవికుమార్,గొట్టాపు రవి కిషోర్, వైయస్ కనకారావు,వివిఎన్ ప్రసాద్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు, జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు,డి లక్ష్మణమూర్తి బరగడ పోతురాజు, బి కే యం యు నాయకులు పొట్టేలు పెంటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్.మహంకాళిరావు, జి. సత్యనారాయణ, డి. నాగేంద్ర,కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు సాదే బాబు ప్రసాద్, సుంకర వెంకట సుబ్బారావు, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కుర్సం లత తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ పర్యాటక పటంలో ఆంధ్రప్రదేశ్

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..రాష్ట్రంలో అపారమైన పర్యాటక అవకాశాలు ఉన్నాయని, అధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక, తీరప్రాంత, ప్రకృతి, వెల్నెస్, క్రూయిజ్ టూరిజం విరాజిల్లుతోం దన్నారు. కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని వివరిస్తూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టుబడిదారుల అనుకూల పర్యాటక విధానాలు, మెరుగైన రవాణా వసతులను ఉపయోగించుకొని రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య, వారి బస సమయం మరియు ఖర్చును పెంచేలా వినూత్న టూర్ ప్లాన్లు, డెస్టినేషన్ ఆధారిత, అనుభవపూర్వక, సర్క్యూట్ ఆధారిత పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేశ విదేశీ టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ ఆహ్వానించారు. ట్రావెల్ రంగానికి చెందిన భాగస్వాములతో బలమైన సంబంధాలు అవసరమని పేర్కొన్నారు. డెస్టినేషన్ ఫెమిలియరైజేషన్ విజిట్లు, ప్రచార మద్దతు, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ మరియు ఇతర భాగస్వాముల సదుపాయాల కల్పన ద్వారా టూర్ ఆపరేటర్లకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీలో ప్రత్యేకించి 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలు గురించి సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ ఉత్సవాన్ని కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగానే కాకుండా గోదావరి తీరప్రాంత సంస్కృతి, సంప్రదాయాలు, హస్తకళలు, ఆహార సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.

రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఉన్న వందలాది ఘాట్లలో నిర్వహించే ఈ పుష్కరాలు పర్యాటక మరియు హోటల్ రంగ వ్యాపారాలకు సరికొత్త అవకాశాలను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు.గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఆధ్యాత్మిక సర్క్యూట్లు, పంచారామ క్షేత్రాల దర్శనం, రివర్ క్రూయిజ్ అనుభవాలు, విలేజ్ అండ్ నేచర్ టూరిజం,జిఐ ఉత్పత్తుల పర్యటనలు, గ్రామీణ, ప్రకృతి ఆధారిత పర్యాటకం వంటి ప్రత్యేక ప్యాకేజీలను రూపొందించాలని టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ కోరారు.

## మజ్లిస్‌కు కొమ్ముకాస్తున్న రంగనాథ్

హైదరాబాద్,ఆగస్ట్10 హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసార్ హాట్ కామెంట్స్ చేశారు. హైకోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదని వ్యాఖ్యానించారు. సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. రంగనాథ్‌కు మజ్లీస్ మీదున్న ప్రేమ.. ప్రజల మీద లేదని విమర్శించారు. కోర్ట్‌ను తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. నాదర్‌గుల్‌లో చాలా ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఎందుకు పరిరక్షించడం లేదని ప్రశ్నించారు. అక్కడ ఎన్నో ఎకరాల భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని తెలిపారు. వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని చెబుతున్న హైడ్రా.. మరి ఆ భూములను ఎక్కడ దాచిపెట్టారని.. ఎందుకు ప్రజల ముందు ఉంచడం లేదని నిలదీశారు. పరిపాలనలో లోపంతోనే అధికారులపై ఆరోపణలు వస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సల్కమ్ చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

# ఇది మెగా డీఎస్సీ కాదుదగా డీఎస్సీ

## డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి నారా లోకేష్ రాజీనామా చేయాలి- తన్నీరు నాగేశ్వరరావు

ఐ ఎన్ బి టైమ్స్ జగ్గయ్యపేట ఆగస్టు 10 :
జగ్గయ్యపేటలో జరిగిన భారీ నిరసన ర్యాలీ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి డీఎస్సీ పై జరిగిన అవకతవకల గురించి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు అనంతరం విగ్రహం ఎదురుగా మానవహారం నిర్వహించారు.కూటమి ప్రభుత్వానికి ఒకటే ప్రశ్న ఇది మెగా డీఎస్సీనా లేక నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న దగా డీఎస్సీనా అని ప్రశ్నించారు.







డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ నిరుద్యోగులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారని, వాటిపై ప్రభుత్వం ఎందుకు సమగ్ర విచారణకు ఆదేశించడం లేదని నిలదీశారు.టీచర్ పోస్టులు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అమ్ముకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పోస్టులు అమ్ముకున్నారనే ఆరోపణలు వస్తుంటే ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? నిజంగా తప్పు జరగకపోతే విచారణకు ఎందుకు భయపడుతున్నారు.అని ప్రశ్నించారు.

మెరిట్ లిస్టులో పేరు వచ్చినా ఉద్యోగం రాని పరిస్థితులు ఎందుకు వచ్చాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కృష్ణా జిల్లాలో నవీన్ అనే అభ్యర్థికి మెరిట్ లిస్టులో మొదటి పేరు వచ్చినప్పటికీ ఉద్యోగం రాని పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఇది నిజమైతే దానికి బాధ్యులు ఎవరు నిరుద్యోగి జీవితంతో ఆడుకున్న వాళ్లు ఎవరు? ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలి అని అన్నారు.వాట్సాప్ కాల్స్‌తో ఉద్యోగాల బేరాలు చేస్తున్నారనే ఆరోపణలపై సమాధానం చెప్పాలిడీఎస్సీ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వాట్సాప్ కాల్స్ ద్వారా అభ్యర్థులతో బేరసారాలు చేస్తున్నారని, ప్రభుత్వ ముద్రలు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.ఉద్యోగం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి చదువుకున్న నిరుద్యోగ యువతను మోసం చేయడానికి ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోం. ప్రభుత్వ ముద్రలు, అధికారిక పేర్లు ఉపయోగించి ఎవరైనా మోసాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు.

డీఎస్సీ వ్యవహారంలో ఆరోపణలు వస్తుంటే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎందుకు స్పందించడం లేదు నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలి" అని తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

మీరు చెప్పింది మెగా డీఎస్సీ. కానీ నిరుద్యోగులు చెబుతున్నది దగా డీఎస్సీ. మీరు చెప్పింది ఉద్యోగాల జాతర. కానీ యువత అడుగుతున్నది మా ఉద్యోగాలు ఎక్కడ? మీరు ఇచ్చిన హామీలు ఎక్కడ అని ప్రశ్నించారు.

పర్మిషన్ కోసం చలానా కట్టించుకుని మళ్లీ పర్మిషన్ లేదంటారా జగ్గయ్యపేటలో నిరసన ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు వ్యవహరించిన తీరుపై తన్నీరు నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ర్యాలీకి పర్మిషన్ కోసం చలానా కట్టించుకున్నారు. ఆ తర్వాత పర్మిషన్ లేదని చెప్పడం ఏమిటి? మైక్, బైక్ తాళాలు తీసుకోవడం ఏమిటి ఇది ప్రజాస్వామ్యమా లేక కూటమి ప్రభుత్వానికి పోలీసుల రాజ్యమా అని ప్రశ్నించారు.పోలీసులు చట్టాన్ని అమలు చేయాలికూటమి నాయకుల ఆదేశాలను కాదు. ప్రజల గొంతును అణచివేయడానికి పోలీసు వ్యవస్థను ఉపయోగించుకోవడం మానుకోవాలి" అని హెచ్చరించారు.ప్రశ్నించే గొంతును నొక్కాలని చూస్తే మరిన్ని గొంతులు ప్రశ్నిస్తాయని అన్నారు.ఒక గొంతును నొక్కితే వంద గొంతులు పుడతాయి. వంద గొంతులను నొక్కితే లక్ష గొంతులు పుడతాయి. యువత గొంతును అణచడం కూటమి ప్రభుత్వం వల్ల కాదు అని తన్నీరు నాగేశ్వరరావు ఘాటుగా వ్యాఖ్యానించారు.పోలీసుల ఆంక్షలకు వైఎస్సార్‌సీపీ భయపడదుబిఅక్రమ కేసులు పెడతామని భయపెట్టినా, పోలీసులతో అడ్డుకున్నా, ఎన్ని ఆంక్షలు పెట్టినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదు. మేము ప్రజల కోసం పోరాడుతున్నాం. నిరుద్యోగుల కోసం పోరాడుతున్నాం. విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడుతున్నాం" అని స్పష్టం చేశారు.పోలీసులను అడ్డుపెట్టుకుని ర్యాలీలు ఆపొచ్చు కానీ నిరుద్యోగుల ఆవేదనను ఆపలేరు. మైక్ లాక్కోవచ్చు కానీ ప్రజల గొంతును లాక్కోలేరు. కేసులు పెట్టొచ్చు.. కానీ మా పోరాటాన్ని ఆపలేరు" అని హెచ్చరించారు.

బాబు కొడుకును కాపాడేందుకు ప్రజలపై ఉక్కుపాదమా తప్పులు బయటపడతాయనే భయంతోనే ప్రజా ఉద్యమాలను అడ్డుకుంటున్నారా? బాబు కొడుకును కాపాడేందుకు పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని నిరుద్యోగ యువతపై ఉక్కుపాదం మోపాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు అని తన్నీరు నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు.

ప్రజలను భయపెట్టడానికి పోలీసులు కాదు ప్రజలకు రక్షణ కల్పించడానికి పోలీసులు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడతారా? ప్రజాస్వామ్యంలో ఇది ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు.

ఈ పోరాటం ఇక్కడితో ఆగదు నిరుద్యోగులు, విద్యార్థులు, యువతకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తన్నీరు నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఇది ఒక్కరోజు పోరాటం కాదు. ఇది నిరుద్యోగుల భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటం. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదు. రాబోయే రోజుల్లో మరింత ఉధృతం చేస్తాం. కూటమి ప్రభుత్వం దిగివచ్చే వరకు, నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని అన్నారు.బి అదేవిధంగా ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, వసతి దీవెన అమలు చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులారా విద్యార్థులారా భయపడకండి. మీ వెనుక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంది. మీ కోసం పోరాడటానికి మేము సిద్ధంగా ఉన్నాం. కూటమి ప్రభుత్వానికి చెబుతున్నాం ప్రజల సహనాన్ని పరీక్షించవద్దు. డీఎస్సీపై సమగ్ర విచారణ జరపండి. బాధ్యులను శిక్షించండి. లేదంటే ఈ ఉద్యమం మరింత ఉధృతమవుతుంది.డీఎస్సీ అక్రమాలపై విచారణ చేయాలి!నారా లోకేష్ రాజీనామా చేయాలి

నిఓ గులకు న్యాయం చేయాలి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి!నిరుద్యోగ భృతి అమలు చేయాలి అని తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు యువత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వివిధ హోదాలో ఉన్న నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన గళం వినిపించారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఆగస్టు 10:
సొంత నిధులతో సప్లై ఛానల్ పూడికతీత పనులకు శ్రీకారం రైతే రాజు అన్న నినాదాన్ని ఆచరణలో చూపిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతే రాజు అనే భావనను ఆచరణలోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.

నందిగామ పట్టణ పరిధిలోని అనాసాగరం--శనగపాడు సప్లై ఛానల్ కాలువ పూడికతీత పనులను సోమవారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తమ సొంత నిధులతో అధికారులు, కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. కాలువలో పేరుకుపోయిన పూడిక, చెత్తాచెదారం తొలగించడం ద్వారా సాగునీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. రైతులకు సాగునీరు అందుబాటులో ఉండటం అత్యంత కీలకమని, కాలువల నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో పూడికతీత పనులకు ముందుకొచ్చినట్లు తెలిపారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా అవసరమైన చోట సొంత నిధులతో పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి కాలువలు, రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతానికి అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు.

"రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది.. రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి" అనే నమ్మకంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.

నందిగామ నియోజకవర్గంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ప్రతి చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





## క్రైస్తవుల శాంతియుత నిరసన ర్యాలీ



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగస్టు 10:
వరంగల్ జిల్లాలో క్రైస్తవుల శాంతియుత నిరసన ర్యాలీలు జరిగాయి. ఆగస్టు 10వ తేదీని బ్లాక్ డే గా పరిగణిస్తూ... యునైటెడ్ వరంగల్ క్రిస్టియన్ ఫెడరేషన్ ఆఫ్ చర్చెస్ తరపున శాంతియుత నిరసన ర్యాలీలు చేపట్టారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ హనుమకొండ నుండి ర్యాలీ ప్రారంభమై హనుమకొండ కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ కొనసాగింది. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, 1950 రాష్ట్రపతి ఉత్తర్వు పేరా 3 తొలగించాలి. మతమార్పిడి నిరోధక చట్టాలను రద్దు చేయాలి. క్రైస్తవులపై, క్రైస్తవుల ఆస్తులపై దాడులను అరికట్టాలి. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫారసులను అమలు చేయాలి. భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను సంరక్షించాలి. అనే డిమాండ్లతో క్రైస్తవుల శాంతియుత నిరసన ర్యాలీని చేపట్టారు. ప్రజలు విశ్వాసులు, వివిధ పార్టీల నాయకులు వారి వారి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చిన =ఙూ మహేందర్ జి గారికి పైన డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.=ఙూ గారు స్పందిస్తూ ఈ డిమాండ్లను ప్రభుత్వానికి చేరవేస్తానని నెరవేర్పు కొరకు తగిన కృషి చేస్తామని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో బిషప్ విజయపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా,వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. కే అశోక్ పాల్, రెవ. బాబ్జి, మోజెస్ క్రిస్టఫర్, బ్రదర్ ఆనంద్, రెవ.ప్రవీణ్, బిషప్ జన్ను ఇర్మియా, కరుణాకర్, జేమ్స్,నాతాన్ కిరణ్, ఆర్ వి రత్నం, సజీవ్,మట్టెడ అనిల్, విలియం కేరి నెహెమ్యా, రవి, వరంగల్, హనుమకొండ జిల్లాల లోని ట్రై సిటీ నాయకులు,మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు,కమిటీలు,పాస్టర్స్, విశ్వాసలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్ట్ 10న దేశ వ్యాప్తంగా సిఐటియు ప్రజా సంఘాల పిలుపు

సిఐటియు గోపినాయక్






ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఆగస్టు 10 :
కార్మికులు కనీస వేతనం 26,000ఇవ్వాలని,నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని.కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి.పంటలకు ఉత్పత్తి ఖర్చుపై అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలి,కౌలు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా గుర్తింపు కార్డులు బ్యాంకు రుణాలు ఇవ్వాలి.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునర్దరించాలి రోజుకి 600 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలి, పట్టణాల్లో ఉపాధి హామీ పథకాన్ని కూడా ప్రారంభించాలి విద్యుత్ ఆర్టీసీ,మున్సిపాలిటీ,ప్రైవేటీకరణ విధానాలు ప్రభుత్వ ఆస్తు సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలి.

డిమాండ్స్‌కార్మికులకు కనీస వేతన 26,000 ఇవ్వాలి లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. దేశసార్వభౌమత్వాన్ని దెబ్బతీసే అమెరికాతో స్వచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి. పంటల ఉత్పత్తి ఖర్చులపై అదనంగా 50% కలిపి మద్దతు ధర నిర్ణయించాలి.

కౌలు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా గుర్తింపు కార్డులు బ్యాంకు రుణాలు ఇవ్వాలి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్దించాలి రోజుకు 600 కనీస వేతన ఇవ్వాలి పట్టణ ఉపాధి హామీ పథకాన్ని కూడా ప్రారంభించాలి

విద్యుత్ ఆర్టీసీ మున్సిపాలిటీలో ప్రైవేటీకరణ విధానాలు ప్రభుత్వ ఆస్తుల సంస్థల ప్రైవేటుకరణ ఆపాలిఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దేవి,కర్రీ వెంకటేశ్వరరావు,జంగా దామోదర్,జాన్ సైదా,మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు నరేష్, సైదా,మాణిక్యం,బేబీ, రాజారావు,నాగరాజు, చంద్ర,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

INB TIMES
తెలుగు దినపత్రిక Telugu Daily News Paper
మంగళవారం 11-8-2026




## వారణాసి హన్మతుడిగా రామ్ చరణ్ ?

దర్శకధీరుడు రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించిన తర్వాత రాజమౌళి రూపొందిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన మల్టీస్టారర్ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మహేశ్‌బాబు కెరీర్‌లో 29వ చిత్రంగా రూపొందుతున్న 'వారణాసి'లో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ స్థాయిలో అడ్వెంచర్, యాక్షన్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పలు కాలాలను, విభిన్న ప్రపంచాలను కలిపి రాజమౌళి సరికొత్త అనుభూతిని అందించబోతున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. 'వారణాసి' కథలో త్రేతాయుగానికి సంబంధించిన కీలకమైన ఎపిసోడ్ ఉంటుందని, ఆ భాగంలో మహేశ్‌బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నారని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు మరో ఆసక్తికరమైన అంశం తెరపైకి వచ్చింది. శ్రీరాముడి పాత్రలో మహేశ్‌బాబు కనిపించే ఎపిసోడ్‌లో హనుమంతుడిగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించనున్నారనే ప్రచారం సినీ వర్గాల్లో జోరుగా సాగుతోంది.అయితే ఈ విషయంపై ఇప్పటివరకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

## టాక్సిక్‌ను సక్సెస్ ఫుల్‌గా తీసి చూపా




'టాక్సిక్' ప్రారంభించినప్పుడు చాలా మంది 'నీ వల్ల కాదు' అన్నారని అలాంటివాళ్లకు చిత్రం పూర్తి చేసి తన సత్తా చూపించానని దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఎమోషనల్ అయ్యారు. ఆమె దర్శకత్వంలో యశ్ హీరోగా తెరకెక్కిన 'టాక్సిక్' ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఆ ఈవెంట్‌లో దర్శకురాలు మాట్లాడుతూ.. ఈ సినిమా మొదలు పెట్టినప్పుడు చాలా మంది తనను ఎన్నో మాటలు అన్నారని గుర్తుచేసుకున్నారు. తనపై నమ్మకం ఉంచి.. ఈ సినిమాను అంగీకరించినందుకు యశ్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.

---


## కపాలిలో హన్సిక ఫస్ట్ లుక్ విడుదల




నారా రోహిత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కపాలి'. పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో సాగే డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను దర్శకుడు రామ్ గన్ని రూపొందిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఆమె ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌ను ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. హన్సిక ముఖాన్ని బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ తరహాలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్, సీరియస్ లుక్ చూస్తుంటే సినిమాలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు అనిపిస్తోంది. సాధారణమైన దుస్తులతో, మెడలో చిన్న చైన్‌తో కనిపిస్తున్న హన్సిక చూపుల్లో ఏదో తెలియని రహస్యం దాగి ఉన్నట్లుగా పోస్టర్‌ను రూపొందించారు. హన్సిక ముఖంతో పాటు పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే అంశాలు కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రాచీన కాలానికి చెందినట్లుగా కనిపించే కొన్ని గుర్తులు, వింతైన సింబల్స్ పోస్టర్ చుట్టూ కనిపిస్తున్నాయి. మరోవైపు చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్యకాంతి ప్రసరించేలా రూపొందించిన విజువల్ కూడా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి నీడ పోస్టర్‌లో మరింత సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. దీంతో 'కపాలి' కేవలం సాధారణ హారర్ కథ కాకుండా.. మిస్టరీ, సైకాలజీ, సస్పెన్స్ అంశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా ఉండబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. సాధారణంగా కనిపించే దెయ్యాలు, భయపెట్టే సన్నివేశాలకే పరిమితం కాకుండా.. అంతుచిక్కని చీకటి ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లేలా 'కపాలి' కథ ఉండబోతు న్నట్లు ఫస్ట్ లుక్ చూస్తే అర్థమవుతోంది. కనిపించని శక్తులు, పురాతన గుర్తులు, మిస్టరీ అంశాల చుట్టూ కథ నడుస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.


కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప నిర్మాతలుగా వ్యవహ రిస్తుండగా.. విజయ్ కృష్ణ లింగమనేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.విజువల్‌గా కూడా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.

## ఇంద్రపుత్రగా కిరణ్ అబ్బవరం



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ఇటీవల ఆయన నటించిన 'చెన్నై లవ్ స్టోరీ' ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి రెస్పాన్స్ అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా సత్తా చాటుతోంది. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న కిరణ్.. మరోవైపు భారీ స్థాయిలో తెరకెక్కనున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కిరణ్ అబ్బవరం ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్ భాగస్వామ్యంతో ఓ భారీ బడ్జెట్ మైథలాజికల్ సినిమాలో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'ఇంద్రపుత్ర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్‌ను అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం ఆసక్తిని పెంచింది. పేరు చూస్తేనే ఇది పురాణ, ఇతిహాస నేపథ్యంతో రూపొందనున్న భారీ చిత్రమనే విషయం స్పష్టమవుతోంది. ఈ సినిమాతో శ్రీకాంత్ పుప్పాల దర్శకుడిగాపరిచయం కానున్నారు. ఆయన గతంలో 'కాంతార చాప్టర్ 1' చిత్రానికి ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆ అనుభవాన్ని ఇప్పుడు తన తొలి దర్శకత్వ చిత్రానికి ఉపయోగించుకోనున్నారు.

## మహేశ్ బాబు ఎఐ వీడియో షేర్ చేసి వంగా




కృష్ణ డైలాగ్ మహేశ్ పలికినట్లుగా క్రియేషన్ ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షేర్ చేసిన మహేశ్ బాబు ఏఐ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. సూపర్ స్టార్ పుట్టినరోజు సందర్భంగా అందరూ విషెస్ చెప్పగా.. సందీప్ ఓ ఏఐ వీడియోతో శుభాకాంక్షలు తెలిపారు. దీనికి మహేశ్ కూడా ఫిదా అయ్యారు. దివంగత లెజండరీ నటుడు కృష్ణ 'కిరాయి కోటిగాడు' సినిమాలో చెప్పిన ఐకానిక్ డైలాగ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో సందీప్ రీక్రియేట్ చేశారు. ఈ వీడియోతో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమాపై గతంలో జరిగిన చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. గతంలో ప్రచారం పొందిన 'డెవిల్' ప్రాజెక్ట్‌పై సందీప్ హింట్ ఇచ్చారా అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక తనకు బర్త్‌డే విషెస్ చెప్పిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మహేశ్ పోస్ట్ పెట్టారు. 'వారణాసి' తనకెంతో ప్రత్యేకమైన చిత్రమని పేర్కొన్నారు. ఆ సినిమా విడుదల కోసం తానెంతో ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. అభిమానులంతా గర్వపడేలా 'వారణాసి' ఉంటుందన్నారు.